## రెండు పంచాయతీ భవనాలకు రూ.40లక్షలు



పులికల్‌లో శిథిలావస్థకు చేరుకున్న పంచాయతీ భవనం

అయిజ, అక్టోబర్ 8: మండలంలోని పులికల్, సింధనూర్‌లో కొత్త పంచాయతీ భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం రూ.40లక్షలు విడుదల చేసింది. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఒక్కో భవనానికి రూ. 20 లక్షల చొప్పున విడుదల చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. మండలంలో 28 పంచాయతీలు ఉండగా, ఇప్పటికే 11 పంచాయతీల నూతన భవన నిర్మాణాలకు ప్రభుత్వం రూ. 2.40 కోట్లు విడుదల చేయగా, ఈ భవనాలు నిర్మాణంలో ఉన్నాయి. ప్రస్తుతం రెండు పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. పులికల్, సింధనూర్ గ్రామాల్లో కొత్త భవనాలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పంచాయతీ రాజ్ ఈఈ ఆంజనేయులు తెలిపారు. త్వరలోనే భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## కురుమలు ఆర్థికంగా ఎదగాలి



కురుమ సంఘం నాయకులతో చర్చిస్తున్న పల్లయ్య

అయిజ రూరల్, అక్టోబర్ 8: కురుమలు ఆర్థికంగా ఎదగాలని బీఆర్‌ఎస్‌వీ జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని వెంకటాపురం, కిష్టాపురం, గుడిదొడ్డి గ్రామాల్లో పర్యటించి మాదారి కురుమ సంఘం నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కుల ధ్రువీకరణ పత్రాల సమస్య పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామని చెప్పారు. గ్రూప్ సీ లిస్టులో ఉన్న గొర్రెల యూనిట్లు తీసుకొనే ప్రయత్నం, గొల్ల కురుమలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో కుర్వ సంఘం నాయకులు కృష్ణ, నరేశ్, రంగస్వామి, ఉరుకుందు, గోవిందు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఉద్యోగికి ఎక్స్‌ట్రా మైల్ అవార్డు



సజ్జనార్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న కుమార్

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 8 :అచ్చంపేట ఆర్టీసీ డిపోలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న కుమార్‌కు ఎక్స్‌ట్రా మైల్ అవార్డు దక్కింది. శనివారం రాత్రి హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా అచ్చంపేట డిపోలో ఆదివారం ఆయనను డిపో అధికారులు సన్మానించారు.

## మైసమ్మ అడవిలో చిరుత సంచారం

నవాబ్‌పేట, అక్టోబర్ 8 : మండలంలోని ఫతేపూర్ మైసమ్మ అడవిలో చిరుత సంచరిస్తుందనే ప్రచారం జోరుగా కొనసాగుతుండడంతో ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళ నవాబ్‌పేట మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి ప్రయాణించేవారు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. మైసమ్మ అటవీ ప్రాంతం సుదీర్ఘంగా ఉండడంతో కొంత కాలంగా చిరుతలు, పెద్ద పులులు, వివిధ వన్యప్రాణులు అడవిని ఆవాసంగా చేసుకొని జీవనం సాగిస్తున్నాయి. కాగా ఇటీవల తెల్లవారుజామున మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డుకు కూరగాయలు తీసుకెళ్తున్న రైతులకు మైసమ్మ అడవిలో చిరుత దర్శనమిచ్చింది. ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం నవాబ్‌పేటకు చెందిన ప్రయాణికుడు తన సొంత పని నిమిత్తం కారులో వెళ్తుండగా.. తన వాహనం ముందు నుంచి చిరుత రోడ్డు దాటుతుండగా తీసిన ఫొటో వైరల్‌గా మారింది. ఇది చూసిన ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు.

# కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మొద్దు

◆ అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం

రాజోళి, అక్టోబర్ 8: కాంగ్రెస్ నేతల హామీలు నీటిపై రాతలేనని అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం ఎద్దేవా చేశారు. వారి హామీలను తెలంగాణ ప్రజలు నమ్మాల్సిన అవసరంలేదన్నారు. ఆదివారం మండలంలోని పెద్ద ధన్వాడ, పెద్దతాండ్రపాడు గ్రామాల్లో నిర్వహిస్తున్న పలుఅభివృద్ధి పనులకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అబ్రహం పాల్గొన్నారు. రూ.20లక్షలతో పల్లెద వాఖాన, పెద్దతాండ్రపాడులో రూ.5లక్షలతో వాల్మీకీ గుడి కాంపౌండ్‌వాల్ పనులకు, రూ.20లక్షలతో పల్లె దవాఖాన పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను సైతం అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు అన్ని వర్గాల ప్రజలను గుర్తించి న్యాయం చేసిన దాఖలాలే లేవని, తెలంగాణలో కాంగ్రెస్ నేతలు ప్రజలను ఓటు అడిగేలేని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. తాను మాత్రం అలంపూర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య శ్రేణులు పాల్గొన్నారు.



పెద్దధన్వాడలో పల్లె దవాఖాన పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

### ఆర్థిక సాధికారత సాధించాలి

అలంపూర్, అక్టోబర్8: గ్రామాల్లో మహిళలు ఆర్థిక సాధికారత సాధించినప్పుడే తలసరి ఆదాయం పెరిగి కుటుంబాలు ఆర్థికంగా బాగుపడతాయని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐకేపీ సిబ్బందితో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల అమలు, నిధుల విడుదల, ఎదురవుతున్న చిన్న ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని తదితర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యే అబ్రహంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు, బీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఎస్‌కు తగ్గుతున్న ఇన్‌ఫ్లో



ఆర్డీఎస్ ఆనకట్టలో ప్రస్తుత నీటి నిల్వ

అయిజ, అక్టోబర్ 8: కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టకు ఇన్‌ఫ్లో తగ్గుతోంది. ఆదివారం ఇన్‌ఫ్లో 89 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 265 క్యూసెక్కులు నమోదైంది. ఆర్డీఎస్ ప్రధాన కాల్వకు 293 క్యూసెక్కుల నీరు చేరుతున్నట్లు కర్ణాటక ఆర్డీఎస్ డీఈ శాంత రాజు తెలిపారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 7.8 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు పేర్కొన్నారు. కర్ణాటకలోని టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో 2,075 క్యూసెక్కులు ఉండగా, అవుట్‌ఫ్లో 9,356 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 51.519 టీఎంసీల నీటినిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ఠ నీటి మట్టానికి గానూ, ప్రస్తుతం 1616.28 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు టీబీ డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.

## విద్యుదాఘాతంతో కాలిపోయిన పరికరాలు

వడ్డేపల్లి, అక్టోబర్ 8: మండలంలోని రామాపురం క్యాంప్‌కాలనీలో ఆదివారం బోయబజారి ఇంట్లో విద్యుదాఘాతంతో మంటలు చెలరేగాయి. ఫ్రిడ్జ్, కూలర్, ట్యూబ్‌లైట్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిబూడిదయ్యాయి. అలాగే ఇంట్లో నిల్వ ఉంచిన పత్తికి మంటలు చెలరేగగా స్థానికులు నీళ్లుపోసి ఆర్పేశారు. అలాగే పక్కనే ఉన్న వెంకటేశ్ ఇంట్లోని ఫ్యాన్లు, టీవీ కాలిపోయాయి. కాలనీ వాసులు భయభ్రాంతులకు గురై ఇండ్లలోంచి బయటకు పరుగులు తీశారు. కాలనీలో విద్యుత్‌తీగలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, సరిచేయాలని విద్యుత్ అధికారులకు, లైన్‌మెన్‌కు చెప్పినా పట్టించుకోవడంలేదని సర్పంచ్ మొగిలమ్మ, గ్రామస్తులు మన్నెపురెడ్డి, నాగరాజు, తిమ్మప్ప, ఆదాం, రాజు, ఆంజనేయులుగౌడ్ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, లేకపోతే విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. సమస్యను పరిష్కరిస్తామని ఏఈ సుబ్బారాయుడు వారికి ఫోన్‌లో హామీ ఇచ్చారని తెలిపారు.





రామాపురంలో కాలిపోయిన ఫ్రిడ్జ్, ఎలక్ట్రానిక్ పరికరాలు


APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
శాఖ: కొత్తకోట శాఖ, AMH వనపర్తి, వనపర్తి జిల్లా

**స్వాధీనతా ప్రకటన**

**రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, శాఖ కొత్తకోట, వనపర్తి జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత: **శ్రీమతి JM. ప్రేమలత భర్త JM. మిషెక్ (2) శ్రీ JM. మిషెక్ తండ్రి J.భీమన్న** నివాసం: ఇం.నం. 10-18, SC కాలనీ, కొత్తకోట, వనపర్తి-509381. ఫోన్: 9440549392. **A/c.No. 73121488588, TL GPAB Loan** వారికి **18.07.2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం 11-07-2023 నాటికి **రూ. 2,29,170/- (రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల నూట డెబ్బై రూపాయలు మాత్రమే)** + వడ్డీ మరియు ఖర్చులు తిరిగి చెల్లించవల్సిందిగా కోరుతున్నారు. సదరు నోటీసు అక్నాలెడ్జ్‌మెంట్‌ను రుణగ్రహీత నిర్ధారించారు.

రుణగ్రహీత/హామీదారులు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **03-10-2023న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **రూ. 2,29,170/-** మరియు 12-7-2023 నుండి వడ్డీ, మరియు ఖర్చులు మొ|| వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కొత్తకోట శాఖ, వనపర్తి(జిల్లా)** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**

సేల్ డీడ్ నం. 6889/2014 తేది: 15-07-2014 ప్రకారం శ్రీమతి JM ప్రేమలత భర్త JM మిషెక్ పేరున నమోదైన ఆస్తి మరియు వనపర్తి - 509381, కొత్తకోట మండలం & టౌన్, SC కాలనీ వద్దగల 56.66 చ.గజాల విస్తీర్ణం, 510 చ.అ. బిల్టప్ ఏరియా, ఇం.నం. 10-17 మొత్తం. **సరిహద్దులు:** ఉత్తరం: 4 అడుగుల శేరి & J. ప్రతాప్ ఇల్లు, దక్షిణం: 10 అడుగుల రోడ్డు, తూర్పు: J శ్యామ్ సుందర్ ఇల్లు, పడమర: J.ఎర్రన్న ఇల్లు.

తేది: 03-10-2023
ప్రదేశం: వనపర్తి

సం/- **అధీకృత అధికారి**
**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్**



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**PLOT FOR SALE**
★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.
NT-310400

**WANTED**
★మహబూబ్ నగర్ జిల్లాలో కొత్తగా ప్రారంభించే రియల్ ఎస్టేట్ కంపెనీలో కమీషన్ పై పనిచేయుటకు ఏజెంట్లు కావలెను. ఫోన్: 9491649333.
NT-310345

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794